దేశ ఆర్థిక వ్యవస్థలో సీఏల పాత్ర కీలకం

ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ భగవాన్‌దాస్

గిర్మాజీపేట, జూలై 1: దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతిలో సీఏల పాత్ర కీలకమని ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ భగవాన్‌దాస్ ముందడ అన్నారు. సోమవారం 76వ చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా హంటర్‌రోడ్‌లోని జిల్లా బ్రాంచ్ కార్యాలయంలో ఆయన జెండా ఆవిష్కరించి, మొక్కలు నాటారు. అనంతరం సీఏ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలన్నారు. సీఏలు తమ క్లయింట్లకు, నగర ప్రజలకు పన్ను చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యాలయంలో వృద్ధులకు బ్లాంకెట్స్, ఫుడ్ ప్యాకెట్స్, పండ్లు అందజేశారు. వైస్ చైర్మన్ సత్యనారాయణ, కార్యదర్శి మాదారపు సుజిత్, రాయబారపు హరికృష్ణ, మన్నెం రామకృష్ణ, దేవసహాయం, పీవీ నారాయణరావు, కరుణాకర్, రాజు కొయ్యల, కేవీఎన్ శిరీష్, చంచల్ అగర్వాల్, సంధ్యారాణి, రాఘవరెడ్డి, నిఖిత, పూజ, దివ్య, వంశీకృష్ణ, సీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ భగవాన్‌దాస్ ముందడ

నూతన చట్టాలతో సత్వర న్యాయం

సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, జూలై 1 : నూతన చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యం అధినియం(బీఎస్ఏ) జూలై 1వ తేదీ నుంచి అమలవుతున్న సందర్భంగా సోమవారం హనుమకొండలోని కమిషనరేట్‌లో మీడియా ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించారు. కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు. ఇకపై మహిళలు, మైనర్లపై దాడులు చేసే వారికి కఠిన శిక్షలు పడతాయన్నారు. బాధితులు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, వీరికి రక్షణ కల్పించడానికి, దర్యాప్తులో పారదర్శకత కోసం పోలీసులు డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తారని తెలిపారు. నేరం చేసిన నిందితులకు ఈ మూడు చట్టాలతో కోర్టు ద్వారా త్వరగా శిక్షలు పడుతాయని చెప్పారు. బాధితులు ఫిర్యాదులను 8712685070 వాట్సాప్ నంబర్‌కు పంపాలని తెలిపారు. ఎస్‌బీ ఏసీపీ జితేందర్‌రెడ్డి, సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్‌రాజ్, సీఐలు రాఘవేందర్, కిషన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

అదనపు లోడు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బాదుడు

- క్రమబద్ధీకరణ అంటూ నోటీసులు
- గృహవినియోగదారులపై డెవలప్‌మెంట్ చార్జిలు, సెక్యూరిటీ డిపాజిట్ల భారం

సంగెం, జూలై 1: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కరెంట్ బాదుడు మొదలు పెట్టింది. అదనపు లోడు క్రమబద్ధీకరణ పేరుతో గృహ వినియోగదారులకు నోటీసులు జారీ చేస్తుండడంతో ప్రజలు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని మొండ్రాయిలో కొంతమంది గృహ వినియోగదారులకు విద్యుత్ అధికారులు ఇటీవల అదనపు లోడు క్రమబద్ధీకరణ నోటీసులు ఇచ్చారు. శాంక్షన్ లోడ్ 1కిలోవాట్స్ కాగా ఇటీవల మీటర్ తనిఖీలో 2.45 కిలోవాట్స్ వాడుతున్నట్లు తేలిందని, అందుకు డెవలప్‌మెంట్ చార్జి కింద రూ 2,832, సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.1600 చెల్లించాలని పేర్కొన్నారు. డెవలప్‌మెంట్ చార్జీపై జీఎస్టీ 18శాతం చెల్లించాలని తెలిపా. నెల రోజుల్లోగా డీడీ తీసి ఇవ్వకుంటే సర్వీస్ తొలగిస్తామని అందులో హెచ్చరించారు. దీంతో ఆయా గృహవినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎంత వాడుకుంటే అంతే బిల్లు వచ్చేదని, ఇప్పుడు అదనంగా కరెంట్ చార్జీలు వసూలు చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం గృహవినియోగదారులపై అదనపు చార్జీల భారాన్ని మోపుతోందని అంటున్నారు. దీనిపై ఏఈఈ ఎం.మధుసూదన్ వివరణ కోరగా గృహవినియోగదారులు వారికి శాంక్షన్ లోడ్ కంటే ఎక్కువగా కరెంటు వాడుతుండటంతో మీటరు రీడింగ్ తీసి సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేస్తున్నామని, అదనంగా వాడుతుంటేనే చార్జీలు వేస్తున్నామని తెలిపారు.


వినియోగదారుడికి ఇచ్చిన నోటీస్

బహిరంగ హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్రయింటు అయిన శ్రీ గొర్రె బాబు , తండ్రి : పోచయ్య, వయస్సు 58 సం.. లు , వృత్తి: వ్యవసాయం , నివాసం: ఇంటి నెంబర్ 3-63, గ్రా: ముస్తఫాపూర్, మం: భీమదేవరపల్లి, జిల్లా: హన్మకొండ , గారలు స్థానిక ముస్తఫాపూర్ గ్రామము లోని సర్వే నెంబర్ 175/F, విస్తీర్ణం ఎ.2:21 గుం., సర్వే నెంబర్ 175/F/2 విస్తీర్ణం ఎ. 1:11 గుం., మరియు సర్వే నెంబర్ 174/B విస్తీర్ణం ఎ. 0- 27 గుం., మొత్తం ఎ. 4-19 గుం.ల వ్యవసాయ భూమికి పూర్తి యజమాని అయియున్నాడు. కాగా, నా క్రయింటు కలిగివున్నవి తెలిపిన వ్యవసాయభూమిపై కొందరు అక్రమార్కులు అగగా రాచకొండ రాజు, తండ్రి : సత్తయ్య, నివాసము : కొత్తకొండ గ్రామము మరియు అతని భార్య శ్రీమతి రాచకొండ సబిత, భర్త : రాజు , కొత్తకొండ గ్రామము, మరియు శ్రీమతి అనంతుల అంజలి, భర్త : సత్యనారాయణ, నివాసము గ్రా: కొత్తకొండ, మం: భీమదేవరపల్లి, హన్మకొండ జిల్లా గారలు అక్రమముగా తప్పుడు సివిల్ కేసులు నా క్రయింటు పై, అతని వ్యవసాయ భూములపై(1) O.S. నం 4898/2022 , (జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, హన్మకొండగారి కోర్టులో పెండింగ్ లో ఉన్నది). మరియు (2) O.S. నం 2/2024, మరియు (3) O.S. నం 29/2024 (రెండు కేసులు మొదటి అదనపు సీనియర్ సివిల్ కోర్టు, హన్మకొండ గారి కోర్టులో పెండింగ్ లో ఉన్నవి) వేసి ఉన్నారు. కాగా, అట్టి పై తెలిపిన మూడు సివిల్ కేసులలో పైవారికి వ్యతిరేకంగా నా క్రయింటు అయిన శ్రీ గొర్రె బాబు గారికి అనుకూలంగా తీర్పు వచ్చునని ముందుగానే గ్రహించి , అట్టి పై తెలిపిన అక్రమార్కులు అనగా శ్రీమతి రాచకొండ సబిత, భర్త: కే.శే. రాజు, మరియు శ్రీమతి అనంతుల అంజలి, భర్త: సత్యనారాయణ, గ్రా: కొత్తకొండ గారలు అన్యాయంగా అక్రమంగా నా క్రయింటుకు సష్టపరచలేనన్న దుష్ట తలంపుతో పై ఇరువురు అట్టి పైన తెలిపిన నా క్రయింటుకు చెందిన వ్యవసాయ భూములను ఇతరులకు అక్రమంగా అమ్మ జూపుచు న్నట్లుగా నా క్రయింటు శ్రీ గొర్రె బాబు కు రూఢిగా తెలియ వచ్చినది.

కావున, నా క్రయింటు అగు గొర్రె బాబుకు చెందిన పై తెలిపిన వ్యవసాయ భూములను ఇతరులెవ్వరునూ కొనుగోలు చేయరాదని, మరియు అట్టి భూములపై ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ ఎలాంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవని మరియు అట్టి అక్రమార్కులపై నా క్రయింటు తీసుకొనే సివిల్ మరియు క్రిమినల్ కేసుల చర్యలకు భాధ్యులగుదురని ఇందు మూలంగా సమస్త జనులకు ఇట్టి బహిరంగ హెచ్చరిక ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

ఇట్లు: **జి. కిష్టోర్ కుమార్** అడ్వకేటు,
ఇంటి నెంబర్ 9-7-6, ఎల్లమ్మ బజార్,
వరంగల్ -506002, సెల్ - 9951838682.

మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలి

ఖిలావరంగల్, జూలై 1: వన మహోత్సవంలో జిల్లాలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో వరంగల్ జిల్లా అటవీశాఖ అధికారి అనూజ్ అగర్వాల్‌తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు కెనాల్, చెరువుగట్లు, అటవీ తదితర ప్రాంతాలను శాఖలవారీగా గుర్తించాలని, నర్సరీల్లో మొక్కలను గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలన్నారు. డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జీడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'ధరణి' దరఖాస్తులను పరిష్కరించాలి

ఖిలావరంగల్, జూలై 1: ధరణి పెండింగ్ దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ధరణి పెండింగ్ సమస్యల ప్రగతిపై మండలాలవారీగా తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 792 దరఖాస్తులను పరిష్కరించగా పెండింగులో ఉన్న 2,962 దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ల వద్ద ఉన్న పెండింగ్ గ్రీవెన్స్, డ్యాష్‌బోర్డు నివేదిక, ఆర్‌డీవో, అడిషనల్ కలెక్టర్ల వద్ద పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

వరంగల్ ఇన్‌చార్జి ఆర్డీవోగా కృష్ణవేణి

ఖిలావరంగల్, జూలై 1: వరంగల్ ఇన్‌చార్జి ఆర్డీవోగా నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఇక్కడ ఆర్డీవోగా విధులు నిర్వర్తించిన సిడాం దత్తును అవినీతి ఆరోపణల కేసులో మంచిర్యాల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో నర్సంపేట ఆర్డీవోకు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వరంగల్ డీఆర్వో శ్రీనివాసరావు నెల రోజులు నుంచి సెలవులో ఉన్నారు.

బీఎన్ఎస్ తొలి కేసు నమోదు

ఖిలావరంగల్, జూలై 1: మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో సోమవారం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) తొలి కేసు నమోదైంది. తన ఇంటిని ఉర్సుకు చెందిన కొండమీది రమేశ్ ఆక్రమించుకున్నాడని కొండమీది సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ మల్లయ్య తెలిపారు. పడమర కోటకు చెందిన రావుకారి నరేష్ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులకు సోమవారం వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాడు. కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించగా సైబర్ క్రైం సిబ్బంది సహకారంతో అతడిని పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. శివనగర్‌కు చెందిన మహిళ బోళ్ల ప్రమీళ అదృశ్యం కాగా ఆచూకీ తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

నెక్కొండ, జూలై 1: నెక్కొండలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఏర్పాటు చేసింది. సోమవారం ఉచిత బస్సును విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ కరుణశ్రీ, ఎస్సై మహేందర్, అధ్యాపక బృందం చందా రమణాకర్, ప్రభాకర్, సంపత్, రంజిత్‌కుమార్, ఆనందం, కీర్తి, భీమేందర్, శ్రీలత, భిక్షపతి, లక్ష్మణ్, రాజు, లైబ్రేరియన్ బాలు, అధ్యాపకేతర బృందం ఉపేందర్, సుభాష్, స్వర్ణరాజు, నాగేశ్వర్‌రావు, హాస్టల్ వార్డెన్ హాల్ సింగ్, పంచాయతీ కార్యదర్శి సదానందం, ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

వర్షానికి కూలిన పెంకుటిల్లు

ఖానాపురం, జూలై 1: ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని బుధరావుపేటకు చెందిన బత్తిని శ్రీను పెంకుటిల్లు నేలమట్టమైంది. ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయని, రూ.50వేల విలువైన ఆస్థినష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ప్రజావాణికి వినతులు వెల్లువ

- 132 దరఖాస్తుల్లో రెవెన్యూ సమస్యలే ఎక్కువ
- సమస్యలను సకాలంలో పరిష్కరించాలి
- గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, జూలై 1: ప్రజావాణిలో వినతిపత్రాలు సమర్పించేందుకు వరంగల్ కలెక్టరేట్‌కు బాధితులు తరలివచ్చారు. నెలలు గడుస్తున్నా తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌లో మొత్తం 132 దరఖాస్తులు రాగా, అందులో 84 రెవెన్యూశాఖకు చెందినవే ఉన్నాయి. చెన్నారావుపేట మండలం ఝల్లి, తిమ్మరాయినిపాడ్, ఎల్లాయగూడెం, ఎల్లాయగూడెం కాలనీలోని సర్వే నంబర్ 70లో 96 ఎకరాలను 50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న తమకు గతంలోనే పట్టాదారు పాస్‌బుక్కులు ఇచ్చినప్పటికీ ధరణిలో ఎక్కించలేదని పది మంది రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పర్వతగిరి మండలం రెడ్యా గ్రామం ఇస్లావత్‌తండాకు చెందిన ఇస్లావత్ వాల్యా తన సర్వే నంబర్ 444/4లోని 36గుంటల భూమిని ఇస్లావత్ హస్లీ అనే మహిళ పట్టా చేసుకుందని, తనకు తిరిగి పట్టా చేయాలని కోరగా కోర్టు నుంచి నోటీసులు ఇప్పించిందని, న్యాయం చేయాలని కోరుతూ విన్నవించాడు. నెక్కొండకు చెందిన దుండి కొమ్మాలు తన 2.20 ఎకరాల భూమి ఓ వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, పదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశాడు. ఖిలావరంగల్ మండలం ఇన్నర్ రింగ్ రోడ్డు బాధితులు మరోసారి కలెక్టర్‌ను కలిసి ఐదేళ్లుగా నష్టపరిహారం కోసం తిరుగుతున్నామని, న్యాయం చేయాలని కోరారు. శివనగర్‌కు చెందిన వృద్ధ దంపతులు చెరుకు దశరథం, నర్సమ్మ కరోనా నుంచి ఆసరా పింఛన్ రావడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ప్రైమరీ స్కూల్ నూతన భవన నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారని, పాత భవనంలో పెచ్చులూడి విద్యార్థులపై పడుతున్నాయని, పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలాం ఫౌండేషన్ ప్రతినిధులు ఎండీ భాషమియా, పరికి మధుకర్ కోరారు. శివనగర్ మైసయ్యనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనం పూర్తి కాకపోవడంతో కమ్యూనిటీ భవనంలో కొనసాగుతోందని, గతంలో రూ.10లక్షల సీడీపీ నిధులతో చేపట్టిన నిర్మాణ పనులు స్లాబ్ లెవల్ వరకు పూర్తయ్యాయని, మరిన్ని నిధులు కేటాయించి భవనం పూర్తి చేయాలని 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ విన్నవించారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కాశిబుగ్గ సాయినగర్‌కాలనీలోని 21 మహిళా సంఘాలకు చెందిన డబ్బులను అధ్యక్షులకు తెలియకుండా ఆర్పీగా పనిచేస్తున్న ఏ లావణ్య డ్రా చేసినట్లు మహిళా సంఘాల ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై రూ.31,14,590 డబ్బులు తీసుకుందని, అధికారుల సమక్షంలో ఇస్తానని తీర్మానం చేసి రెండు నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీర్మానం తర్వాత మహిళా సంఘాలు వేసిన పొదుపు డబ్బులను కూడా డ్రా చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు జీడబ్ల్యూఎంసీలో ఫిర్యాదు చేయాలని సూచించడంతో మహిళా సంఘాల ప్రతినిధులు వెళ్లిపోయారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక క్రిమినల్ న్యాయచట్టాలతోపాటు రైతు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఎంసీపీఐ(యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాగా, గ్రీవెన్స్ సెల్‌లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న వరంగల్ కలెక్టర్ సత్యశారద

కలెక్టరేట్‌కు వచ్చిన వర్ధన్నపేట దివ్యాంగుడు మహేశ్

ఉప్పరపల్లిలో స్కూల్ భవనాన్ని పూర్తి చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కలాం ఫౌండేషన్ ప్రతినిధులు

ఆర్పీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కాశీబుగ్గకు చెందిన మహిళా సంఘాల బాధ్యులు

అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అనుమతి రద్దు చేయాలి

నల్లబెల్లి: నిబంధనలు పాటించని శ్రీవిద్యానికేతన్ పాఠశాల అనుమతి రద్దు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజ్ సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవిద్యానికేతన్ పేరుతో అనుమతి ఉండగా శ్రీఆదర్శవాణి పేరుతో పాఠశాల నడుపుతున్నారని ఆరోపించారు. అధిక ఫీజుల వసూలుతోపాటు పాఠ్య పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాల అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్, సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్, గ్రేటర్ వరంగల్ నాయకుడు పోలబోయిన రాజు పాల్గొన్నారు.

బల్దియాలో..

వరంగల్: బల్దియా గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువెత్తాయి. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. 40వ డివిజన్ పరిధిలోని చెట్టవారి గడ్డ ప్రాంతంలో స్మార్ట్‌రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేశారని కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కంకర పోసి వదిలిపెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. కొద్ది రోజుల్లో బీరన్న బోనాల జాతర ఉందని, రోడ్డు గుంతల మయంగా మారడంతో బోనాలతో వచ్చే మహిళలు ఇబ్బందులు పడుతారని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ సివిల్ కాంట్రాక్టర్లకు ప్రతి నెలా బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ గ్రేటర్ కాంట్రాక్టర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సీఎంఏ, పట్టణ ప్రగతి, సబ్ ప్లాన్ పనులకు సంబంధించిన బిల్లులను జనరల్ ఫండ్ నుంచి చెల్లించాలని కోరారు. 56వ డివిజన్ పరిమళ కాలనీలో రోడ్ నంబర్ 12ఎఫ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, 20శాతం నిధులను తామే చెల్లిస్తామని, వెంటనే రోడ్డు మంజూరు చేయాలని కాలనీ అభివృద్ధి కమిటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసింది. 2వ డివిజన్ పరిధిలోని చింతగట్టు భగత్‌సింగ్ నగర్‌లో పైన్‌లైన్ లేకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పైప్‌లైన్ మంజూరు చేయాలని కార్పొరేటర్ లావుడ్యా రవి కమిషనర్‌ను కోరారు. వరంగల్ కొత్తవాడ శ్మశానవాటికలో విద్యుత్ దహన సంస్కారాలకు చర్యలు తీసుకోవాలని ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు కమిషనర్‌కు విన్నవించారు. గ్రీవెన్స్ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌లో 81 వినతులు రాగా, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 41, ఇంజినీరింగ్ విభాగం 25, ప్రజారోగ్య విభాగం 6, పన్నుల విభాగానికి 9 వినతులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్‌లో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, టీపీఆర్వో కోలా రాజేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్

'వన మహోత్సవం'లో భాగస్వాములు కావాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్/నల్లబెల్లి, జూలై 1: వన మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పలు మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఎంపీపీ మోతె కళావతి, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, ఎంపీవో అంబటి సునిల్‌కుమార్‌రాజ్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్ బాబు, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాలాయి శ్రీనివాస్, తక్కళ్లపెల్లి రవీందర్ రావు, పెండెం రామానంద్, ఓర్సు తిరుపతి, బత్తిని రాజేందర్, కర్నాటి పార్వతమ్మ, గజ్జి రాజు, నూనె నర్సయ్య, పాలాయి రవి, సిబ్బంది ఉన్నారు. కాగా, గార్లగడ్డతండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే దొంతి తోపాటు ఎంపీపీ కళావతి, హెచ్ఎం ధారావత్ వీరన్నతో కలిసి పలు రకాల మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు, నాయకులు ఉన్నారు. కాగా, నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధి ఏజెన్సీ గ్రామాలైన మురళీనగర్, గణేశ్‌నగర్ స్థితిగతులను ఎమ్మెల్యే దొంతి పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. మురళీనగర్, గణేశ్‌నగర్ గ్రామాలకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఎంపీడీవో నరసింహమూర్తి, ఇరిగేషన్ ఏఈ పవిత్ర, ఏపీవో వెంకటనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, చార్ల శివారెడ్డి, రఘుపతిరావు, వైనాల అశోక్, జిల్లా ముణేందర్ పాల్గొన్నారు.

గార్లగడ్డతండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: వనమహోత్సవంలో భాగంగా ఎంపీటీ శ్రీధర్ రాజు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ప్రతి ఇంటికి పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఏపీటీ అరుణ, ఏపీఎం ఈశ్వరయ్య, ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు హైమ పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

వర్ధన్నపేట, జూలై 1: మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని అంబేద్కర్‌నగర్‌లో జరిగింది. తల్లిదండ్రులు హైదరాబాద్‌కు జీవనోపాధి కోసం వెళ్లగా బంక వికాస్(21) ఒక్కడే గ్రామంలో ఉంటున్నాడు. గ్రామంలో జరిగిన ఓ తగాదాలో అతడు ముద్దాయిగా ఉన్నాడు. ఈక్రమంలోనే తోటి యువకులతో మనస్పర్థలు వచ్చాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం ఇంట్లో ఉర